

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 12 మే 2025 పేజీలు 8


## ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ప్రారంభోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు

- రైతుల పొలంలో బోరుబావులను తవ్విస్తున్న జిల్లా అధికార యంత్రాంగం.
- మాచారం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు గా ఇందిరా సౌర గిరి జల వికాస పథకం.
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.







**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం పనులను ఆదివారం జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, అదనపు కలెక్టర్లు, అమరేందర్, దేవ సహాయం, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రజల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా ఉన్న పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు చేయూతనందించడం కోసం బోరు బావి తవ్వించడం ద్వారా నీటి సదుపాయం కల్పించడం, సౌర విద్యుత్ ద్వారా పంపుసెట్లకు విద్యుత్ సౌకర్యం కల్పించడం, రైతుల భూముల్లో పండ్ల తోటలు పెంచడం ద్వారా వారికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి సొంత జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించనున్నట్లు వివరించారు.మే 18 తేదీన ప్రారంభించనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకానికి సంబంధించిన పనులను సంబంధిత శాఖల అధికారులు పూర్తి స్థాయిలో సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు . భూగర్భ జల అధికారులు సూచించిన ప్రాంతాల్లో బోరు బావులు తవ్వించడం జరుగుతుందని వెంటనే సౌర విద్యుత్ ద్వారా బోరుబావులకు పంపు సెట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. రైతులకు అవసరమైన పండ్ల తోట మొక్కలను సిద్ధం చేస్తున్నామని వివరించారు. కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్ డి వో మాధవి, గ్రౌండ్ వాటర్ ఎడి దివ్య జ్యోతి, డి టి డి వో ఫిరంగి, డిపిఒ మోహన్ రావు,జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు వెంకటేశం, జగన్, ఐటిడిఏ అధికారి జాఫర్, అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు,ఆర్ అండ్ బి డి ఈ జలంధర్,అమ్రాబాద్ తహసిల్దార్ శైలేంద్ర ,ఎంపీడీవో , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలి

### గద్వాల ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే




**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం నందు అజయ్ ఆధ్వర్యంలో గద్వాల ప్రీమియర్ లీగ్ సీజన్ -5 క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి క్రికెట్ ఆడి ప్రారంభించారు. ఎమ్మెల్యేకి నాయకులు క్రీడాకారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగింది. విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి. క్రికెట్, కబడ్డీ లో గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడడం జరిగినది. ఇలాగే భవిష్యత్తులో ఇండియా క్రికెట్ టీమ్ కు కూడా సెలెక్ట్ కావాలి అని ఆకాంక్షించారు. క్రీడలు ప్రతి ఒక యువత చదువుతోపాటు క్రీడారంగంలో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి. క్రీడల వల్ల మనకు శారీరకంగా మానసికంగా దృఢత్వం లభిస్తుంది. గద్వాల ప్రాంతాల్లో క్రికెట్ క్రీడల్లో కూడా ఎక్కువనే చెబుతున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు క్రికెట్ క్రీడల్లో మంచి ప్రదర్శన ఇచ్చి రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో మంచి క్రీడా ప్రదర్శన వేయాలి మా వార్డ్, మీ తల్లిదండ్రులకు గద్వాల కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. భారతదేశానికి విపత్తు వచ్చే సమయంలో యువత ముందుండాలి అని సూచించారు. ప్రతి ఒక్క క్రీడాకారులు సోదరు భావంతో కలిసిమెలిసి కీడును ప్రదర్శించాలి అని పేర్కొన్నారు. ఓటమి విజయానికి నాంది పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, పూడూరు కృష్ణ, శ్రీను, నరహరి గౌడ్, రామకృష్ణ శెట్టి, రిజ్వాన్, సుధాకర్ సుదర్శన్, నాయకులు లక్ష్మన్న , ప్రభాకర్ గౌడ్, క్రికెట్ కోచ్ శ్రీను, క్రికెట్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.





## జర్నలిస్టుల సంక్షేమం.. ప్రెస్ క్లబ్ అభివృద్ధి కి కృషి..

- ప్రెస్ క్లబ్ ఆవరణలో బోర్ వేయాలని ఆదేశం...
- భవనం ఆధునికరణకు నిధులు ఇచ్చి సహకరిస్తా...
- ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** పాత్రికేయ మిత్రుల సంక్షేమానికి.. ప్రెస్ క్లబ్ అభివృద్ధి కి పూర్తి స్థాయిలో సహకరిస్తానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో విజయం సాధించి, కొత్తగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే ని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు కావలసిన మౌలిక సదుపాయాల గూర్చిఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్ట్ ఇండ్లకు సంబంధించిన సమస్యను వివరించగా మౌలాలి గుట్టలో ఇదివరకు జర్నలిస్ట్ లకు కేటాయించిన ఇళ్లను అలాట్ చేయాలని, పట్టా సర్టిఫికెట్ ఇచ్చిన వారికి నెంబర్ లు కేటాయించి ఇళ్లను అలాట్ చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ప్రెస్ క్లబ్ భవనం ఆధునీకరణ కోసం సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆర్ అండ్ బి అధికారులతో భవనం కు కావలసిన ఎస్టిమేట్స్ తయారు చేయించాలని సూచించారు. **ప్రెస్ క్లబ్ లో మంచినీటి సమస్యకు పరిష్కారం...** ప్రెస్ క్లబ్ ఆవరణలో కొత్తగా బోరు వేయాలని కోరగా వెంటనే ప్రెస్ క్లబ్ లో బోర్ వేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు..ఒకటి రెండు రోజుల్లో బోర్ వేస్తామన్నారు. ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఇక నుంచి ప్రెస్ క్లబ్ వేదికగా మీట్ ది ప్రెస్.. ప్రెస్ మీట్ లు నిర్వహించేలా చూసుకోవాలన్నారు.. మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ కు రాష్ట్రంలోనే మంచి పేరు తెచ్చే విధంగా ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పనిచేయాలని, రాజకీయాలకు అతీతంగా, సామాన్యులకు అండగా ఉంటూ, ప్రజా సమస్యల్ని ప్రభుత్వానికి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయంగా పనిచేయాల్సిన బాధ్యత నూతన కమిటీ భుజస్కంధాలపైన ఉందని ఆయన స్పష్టం చేశారు. సమాజ హితమైన వార్తల పైన దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ చారి, ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, కోశాధికారి యాదయ్య, ఉపాధ్యక్షులు చింతకాయల వెంకటేశ్ , ధరణి, సంయుక్త కార్యదర్శులు సతీష్ కుమార్, కృష్ణ, మణి ప్రసాద్, ఇసి సభ్యులు రవి కుమార్, రామకొండ, షాబుద్దిన్, అబ్దుల్ అహాద్ సిద్ధికి, బ్యూరో ఇన్చార్జి లు ఆంధ్రజ్యోతి రవీందర్ రెడ్డి, సాక్షి కిషోర్ కుమార్, నమస్తే తెలంగాణ వెంకటేశ్వర్ రావు, సూర్య శివకుమార్, మన తొలి వెలుగు మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ అంతః రాష్ట్ర జాతీయ రహదారి ప్రమాదాలకు అడ్డ కడుపు కోతలకు మోక్షం ఎప్పుడో ...

### అధికారుల చూపు నామ మాత్రమేనా ...

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** రాయచూరు నుండి కోదాడ (జడ్చెర్ల %-%కల్వకుర్తి ) అంతః రాష్ట్ర జాతీయ రహదారి గుండా నిరంతరం రాత్రి, పగలు తేడా లేకుండా మట్టి లారీలు, కంకర బెంజులు ,దున్నబి వాగు,ఇసుక దంపుల అడ్డ నుండి మిడ్జిల్ రహదారి పొడుగుతా, పండ్ల బండ్లు మరియు అదే రోడ్డులో 500 మీటర్ల పరిధిలో వైన్సు ,బెల్టు షాపులు, దాబాలు కలిగి ఉన్నాయి, కొంతవరకే రోడ్డు డివైడర్ కలిగి ఉంది. డివైడర్ లేని ప్రాంతంలో దాబాలు పెట్టుకుని సగం రోడ్డును ఆక్రమించుకోవడం వలన రోడ్డుపైకి జనాలు ఆగడం వలన రోడ్డుపైన వెళ్లే ద్విచక్ర వాహనాలు మరియు వాహనాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి,రహదారి పై వరికుప్పలు వేయడం వల్ల ప్రమాదాలకు గురి అవుతున్నారు ప్రమాదాలు జరిగిన సందర్భాలు కూడా చాలా ఉన్నాయి. అదేవిధంగా రోడ్డుపైన టిఫిన్ బండ్లు మరియు బ్యాంకులకు సంబంధించిన వచ్చిన వారి బండ్లు రోడ్డుపైనే పార్కింగ్ చేయటం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వైన్సు కాలనీలకు నివాస ప్రాంతాలకు దగ్గరలో ఉండటం వలన నివాస ప్రాంతాలకు వెళ్లే సందులలో బండ్లు ఆటోలో పెట్టుకొని మందు ప్రియులు తాగుతున్నారు, కాలనీకి పోయే ఆడవారికి పిల్లలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ వారు తగు చర్యలు తీసుకోవాలని పాదచారులకు కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ నివాళ్ళు అర్పించిన కొన్నూరు తండా వాసులు





**మదనాపురం మేజర్ న్యూస్ :** భారత్ పాక్ మధ్య జరిగిన పోరులో వీర మరణం పొందినజమ్ము కాశ్మీర్లో జరుగుతున్న యుద్ధభూమిలో గోరంట్ల మండలానికి చెందిన వీర జవాన్ మురళి నాయక్ వీర మరణం జవాన్ స్వస్థలం గడ్డం తాండ పంచాయతీ కల్లి తండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళి నాయక్ కు నివాళ్ళు అర్పించిన కొన్నూరు తండావాసులు ఈ కార్యక్రమం లో కొన్నూరు తండా నాయక్ లు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2008–09 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం మరికల్ పట్టణంలో నంది ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చదివిన పాఠశాలలోని మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం తమకు విద్యాబుద్ధులను బోధించిన నాటి ఉపాధ్యాయులకు శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు రేవతి, అనంతసేనరావు, చెన్నయ్య, బ్రహ్మయ్య, రాఘవాచారి, జమీర్ అలీ, రామకృష్ణ, ఆనంద్ రెడ్డి, పీఈటీ చంద్రశేఖర్ గౌడ్ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవ రథోత్సవం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** లక్ష్మీనరసింహ సహిత రాఘవేంద్ర స్వామి ఆలయంలో నరసింహ జయంతి ఉత్సవాల్లో భాగంగా నేడు మధ్యాహ్నం 12 గంటలకు లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు నరసింహాచారి విద్వాన్ అనిల్ దేశాయి తెలిపారు ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలతోపాటు కళ్యాణోత్సవం అనంతరం మహారథోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతాయని ఉత్సవాల్లో భక్తులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ముగ్గురిపై కేసు నమోదు

**లింగాల,మేజర్ న్యూస్:** మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు లింగాల ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. ఆదివారం లింగాల మండలం అంబటిపల్లి సమీపంలో డ్రంక్ అండ్ టెస్టులు నిర్వహించగా మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని, ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని హెచ్చరించారు. రోడ్డు భద్రత నిబంధనలను పాటించి ప్రమాదాలను నివారించాలని సూచించారు.

## కొత్తకోటలో ఘనంగా నరసింహ స్వామి జయంతి వేడుకలు

### వాస్తు పురోహితులు ప్రవీణయ్య ఆధ్వర్యంలో సుదర్శన మరియు నారసింహ హెూమం ...

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాచాల యుగంధర్...





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ ఇలవేల్పు నరసింహ స్వామి జయంతి వేడుకలు కొత్తకోటలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం స్వామి జయంతి సందర్భంగా ప్రముఖ వాస్తు, జ్యోతిష్య శాస్త్ర నిపుణులు ప్రవీణయ్య గారి ఆధ్వర్యంలో కొత్తకోట వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం వెనకాల పెద్దగుట్ట దగ్గర నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఆవరణలో పూజారి రాజేష్ బృందం ఉదయం సుదర్శన హెూమం, నారసింహ హెూమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు నరసింహ రాజు రాచాలను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఇక్కడికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు అన్న ప్రసాదం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శివానంద స్వామి, శ్రీనివాస్, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మకు వందనం..

## పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మది...

### తల్లిదండ్రులను గౌరవిద్దాం..

### అమ్మను కాపాడుకుందాం....

### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సాక్షాత్తు పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మదని అలాంటి అమ్మను గౌరవించుకుని పూజించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు ఆదివారం మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాతృమూర్తులందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు తన ప్రాణం పణంగా పెట్టి మనకు ప్రాణం పోసి ప్రయోజకులను చేసిన అమ్మలను అనాధలుగా వదిలేయరాదని ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించి వారి ఆఖరి రోజుల్లో అండగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఉరుకుల పరుగుల జీవితంలో కన్న తల్లిదండ్రులను కనుక్కున్న బిడ్డలను నిర్లక్ష్యం చేయరాదన్నారు పిల్లలకు చిన్ననాటి నుంచి తల్లిదండ్రుల పట్ల భక్తి శ్రద్ధలతో, వినయ విధేయతలతో ఉండేలా చూడాలన్నారు.

## అందాల పోటీలు వెంటనే రద్దు చేయాలి..!!

### ఉద్రిక్త యుద్ధ సమయంలో కాంగ్రెస్ కు అందాల పోటీలు అవసరమా?

### రఘువీర్ యాదవ్ డిమాండ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఒకవైపు పాకిస్తాన్ భారత మధ్య యుద్ధ వాతావరణం తీవ్రంగా నడుస్తున్న వేళ మన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంతన్న అందాల పోటీల మత్తులో దిగి ప్రారంభించడం విచారకరం అన్నారు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొంటూ ఈ పరిస్థితుల్లో అందాల పోటీలు అవసరమా రేవంత్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. దాదాపు సరిహద్దు బార్డర్లో బాంబుల మోతలు మోగుతుంటే ఐపీఎల్ లాంటి క్రికెట్ పోటీలను రద్దు చేసిన తరుణాన నిక్షింతగా క్షేమంగా మేమున్నాము అంటూ చెప్పడానికా ఈ అందాల కొట్టిన నిర్వహణ చేస్తున్నారా హైదరాబాదు కాస్మోపాలిటన్ కార్పొరేషన్ అన్న సంగతి నీకు తెల్వదా అన్నారు. తెలంగాణలో 20వేల స్లీపర్ సెల్ లు ఏం చేస్తున్న విషయమై కేంద్రాన్నిగా సంస్థలు హెచ్చరిస్తున్నప్పటికీ వాటిపై చర్యలు తీసుకోకుండా పైగా విదేశీ అందాల భామలకు స్వాగతం చెప్పి అందాల పోటీలను నిర్వహించడం విచారకరం ఇప్పటికైనా మించిపోయింది లేదు నిర్వర్తికంగా ఆ పోటీలను రద్దుచేసి బాంగ్లాదేశీ గోయింగ్ గల విషయమై పాకిస్తాన్ ఉగ్రవాద స్లీపర్ సేల్స్ విషయమై రాష్ట్ర నిఘా వర్గాలను అప్రమత్తం చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాను అన్నారు.

## మాతృ దినోత్సవ సందర్భంగా మాతృమూర్తికి రక్తదానం చేసిన రాకేష్...

- రక్తదానం -ప్రాణధానం. యువశక్తి ఫౌండేషన్....
- రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి....



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సాటి నిండు గర్భిణీ స్త్రీ కి రక్తదానం చేశామని యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గోబుర్ నవీన్ తెలిపారు. వివరాలోకి వెళితే వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన సంధ్య డెలివరీ కోసం వనపర్తి ప్రభుత్వ హాస్పిటల్ నందు అడ్మిట్ అవ్వగా రక్తం తక్కువగా ఉందని డాక్టర్స్ నిర్ధారించగ కావాల్సిన బ్లడ్ గ్రూప్ లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు నవీన్ గోబ్బురు కి సమాచారం ఇవ్వగా, వెంటనే ఆ వ్యక్తి కి కావాల్సిన రక్తం ఫౌండేషన్ సభ్యులు అయిన రాకేష్ ముందుకు వచ్చి ఎబి పాజిటివ్ రక్తం ఇవ్వడం జరిగింది. అడిగిన వెంటనే ఆలస్యం చేయకుండా వచ్చి రక్తం ఇచ్చినందుకు ఫౌండేషన్ తరుపున ధన్యవాదములు ఈ కార్యక్రమం లో యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు నవీన్ గోబ్బురు, పవన్, రాకేష్ పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి15,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు కె.టి దొడ్డి మండల పరిధిలోని యర్సన్ దొడ్డి గ్రామానికి చెందిన హరిజన జయన్న తండ్రి హరిజన సబీన్న కు చికిత్స నిమిత్తం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయం నిధి క్రింద 15,000 వేల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ , నాయకులు చిన్న రాములు మేస్త్రి తిమ్మప్ప నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల గద్వాల పట్టణంలోని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1998-99 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు 26 సంవత్సరాల తర్వాత విద్యార్థుల బృందం అందరూ ఆత్మీయంగా కలుసుకున్నారు చిన్ననాటి జ్ఞాపకాలను చర్చించుకున్నారు అధ్యాపకులు మరియు విద్యార్థుల యొక్క అనుబంధం ఆయా విద్యార్థుల స్థితిగతులను ఈ సమయంలో గుర్తు చేసుకున్నారు ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను జరుపుకోవాలని వారు కోరుకుంటున్నారు ఇలా నిర్వహించుకోవడం వలన వారిలో మంచి ఐక్యత స్నేహం మరియు అందరిలో ఆత్మీయ భావన ఏర్పడుతుంది అని ఈ సందర్భంగా వారు కార్యక్రమంలో పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రస్తుత హెడ్మాస్టర్ ఇమియానెల్ అప్పటి రిటైర్డ్ హెడ్మాస్టర్ రాజా చారి , మధుసూదన్ బాబు , జానకి రాములు , బద్రీనాథ్ , శ్రీధర్, కుమార్ మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ యొక్క పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతంగా జరుపుకున్నారు.

## విద్యుత్ షాక్ తో ఇద్దరు మృతి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్:** జడ్చర్ల మండలం జాతీయ రహదారి సమీపంలో పొలంలో విద్యుత్ స్థంబాల పనులు చేపడుతుండగా ప్రమాద వశాత్తూ ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... జడ్చర్ల మున్సిపాలిటీ కావేరమ్మ పేట సమీపంలో గుమ్మకొండ అంజి అనే వ్యక్తి పొలంలో కొత్తగా షెడ్ నిర్మాణం చేపట్టారు. ఆదివారం సాయంత్రం గుమ్మకొండ అంజి తో పాటు మనోజ్ కుమార్ అనే వ్యక్తి పొలంలో విద్యుత్ స్థంబాల పనులు చేపడుతుండగా ఒక్కసారిగా స్తంభాలు విరిగి పడడంతో విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు అక్కడికి అక్కడే మరణించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## విజయవంతమైన జనరల్ వ్యాధుల ఉచిత మెగా వైద్యశిభిరం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలో నిత్యా హాస్పిటల్ లో ఆదివారం బిగ్ టివి మరియు నిత్యా హాస్పిటల్ ఆధ్వర్యంలో జనరల్ వ్యాదుల పై నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిభిరంవిజవంతమైనది ఈశిభిరంలో 50మందికి ప్రముఖస్త్రీ వైద్య నిపుణురాలు యస్. శ్రీవాణి జనరల్ ఫిజీషియన్ కార్తీక్ గందె చిన్న పిల్లల వైద్య నిపుణురాలు సునిది గందె పర్యవేక్షణలో వైద్య చికత్స తోపాటు ఉచితంగా మందులు పంపిణి చేశారు అంతకు ముందు ఈశిభిరాన్ని జిల్లా వైద్యాఆరోగ్య శాఖా ధికారి జయచంద్ర మోహన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై మల్లికార్జున్ ప్రారంబించి వారు మాట్లాడుతు జిల్లాకేంద్రంలో జనరల్ వ్యాధులపై ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు ఈకార్య క్రమంలో హాస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇఎప్సెట్ ఫలితాలలో "రిషి" విజయకేతనం




**పాలమూరు మేజర్ న్యూస్:** ఆదివారం విడుదలైన ఇప్సెట్ ( ఈ ఏ పీ సీ ఈ టీ )ఫలితాలలో రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి 73వ ర్యాంకు సాధించి విజయకేతన ఎగురవేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్పర్సన్ చంద్రకళ వెంకట్, అడ్వైజర్ వెంకటయ్య మాట్లాడుతూ తమ విద్యార్థులు అన్ని పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని చెప్పారు. ఇప్సెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించి పాలమూరు జిల్లా విద్యా ఖ్యాతిని సగర్వంగా నిలిపారని చెప్పారు. తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించిన వారిలో (అగ్రికల్చర్) విభాగంలో స్వర్ణకుమారి 73వ ర్యాంకు, హప్స ఫాతిమా 604 వ ర్యాంకు, జ్యోతిక 634 వ ర్యాంకు, సిరి 859 ర్యాంకు సాధించారని, 25 మంది అలాగే 5,000 లోపు ర్యాంకులు, విద్యార్థులు, (ఇంజనీరింగ్) విభాగంలో ప్రణీత్ కుమార్ 1521 ర్యాంకు, అహ్మద్ ఇస్రార్ మునావర్ 1726 ర్యాంకు, 37 మంది విద్యార్థులు 10,000 లోపు ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు అభినందించిన వారిలో అకాడమిక్ డీన్ లక్ష్మారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డీన్ భూపాల్ రెడ్డి,ప్రిన్సిపల్ ప్రసన్న కుమారి, రాఘవేంద్రరావు,అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# దొడగుంటపల్లిలో ఘనంగా ప్రారంభమైన బీరప్ప ఉత్సవాలు....

**- గ్రామ దేవతల పండుగలు ప్రజలను ఐక్యత,దైవచింతన వైపు మళ్లిస్తాయి...**

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి...**

**- ఆవుల వారి బీరప్ప పండుగలో మాజీ మంత్రి ....**



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం దోడగుంటపల్లి గ్రామంలో కురవ ఆవుల వారి కులదైవం బీరప్ప పండుగ ఘనంగా జరిగింది. ఈ ఉత్సవాల పండుగ సందర్భంగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పండుగలు సోదరభావంతో నిర్వహించుకోవడం ద్వారా ప్రజలలో భక్తిప్రభత్తులు, ఐకమత్యం పెంచుతాయని అని అన్నారు.ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ప్రదక్షిణలు చేసి భక్తిప్రపత్తులతో బీరప్ప స్వామికి సమర్పించారు. నిరంజన్ రెడ్డి ని సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కురవ సంఘం అధ్యక్షుడు ఆవుల బీరయ్య ( వీరేశ్ )యాదవ్ ప్రధాన కార్యదర్శి రమేష్,ఉపాధ్యక్షులు ఆంజనేయులు,కృష్ణయ్య మరియు నాయకులు నందిమల్ల.అశోక్, కొన్నూరు.శ్రీనివాస్ రెడ్డి,జానకి రాములు, చిట్యాల.రాము,చిన్నా రెడ్డి, చెన్నయ్య, పునగంటి. సురేష్,మల్లయ్య, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశ సైనికుల కోసం ప్రత్యేక పూజలు





**కృష్ణ మేజర్ న్యూస్ :** పాకిస్తాన్ పై తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ యుద్ధం విజయవంతంగా పూర్తి కావాలని,భారత వీర సైనికులు సురక్షితంగా ,ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ఆదివారం మండలంలోని కున్సి లో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ పహెల్గమ్ పర్యటకుల పై దాడి చేసిన ఉగ్రవాదుల దుశ్చర్యకు ప్రతీకారంగా భారత్ సైన్యం భీకరమైన దాడులు జరిపి ఉగ్రవాదాన్ని అంతం చేసే దిశగా భారత్ ప్రపంచానికి సత్తా చాటుతుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆయన తీసుకున్న ప్రతి నిర్ణయానికి దేశ ప్రజలందరూ మద్దతు నిలవడం అభినందనీయమన్నారు. యుద్ధం లో దేశ సైనికులకు దేవుడు మరింత బలాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. అంతకుముందు యుద్ధంలో అసువులు బాసిన వీర జవాన్లను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీకాంత్ చారి, గులప్ప తాత,నల్లె నర్సప్ప, రుద్రప్ప సౌకరి, పల్లె సురేష్, శరణప్ప గౌడ, బన్నప్ప సౌకరి, భీమ్, మహదేవప్ప, దేవేంద్రప్ప, సాబు గౌడ్, ఉప్పరి శరణప్ప, వినోద్, మహేష్, శివాజీ, పూజారి సాబు, లోకేష్, శివ, అఖిలపక్ష నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# ఐకేపి సెంటర్లలో రైతులకు ఎండ తీవ్రతను తట్టుకోవడానికి టెంటు,మజ్జిగ, చల్ల నీళ్లు ఇవ్వాలి

**- జిల్లా అధ్యక్షులు తపాల రామాంజనేయులు**



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల మండలంలోని లత్తిపురం గ్రామంలో మండల అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు తపాల రామాంజనేయులు మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి వారికి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, అదేవిధంగా తూకంలో తరుగులు ఎక్కువ తీస్తున్నారని అవకత అవకలు జరగకుండా చూడాలని, జోగులాంబ జిల్లాలో ప్రతి ఐకెపి సెంటర్లలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు గోనసంచులు పురి కోసలు మరియు రవాణా సౌకర్యాలు మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఈ విషయాన్ని రైతులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఐకెపి సెంటర్లలో రైతులకు ఎండ తీవ్రతను తట్టుకోవడానికి టెంటు,మజ్జిగ, చల్ల నీళ్లు ఇవ్వాలని ఐకెపి సెంటర్ వాళ్లని కోరినారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అక్కల రమ సాయిబాబ,జిల్లాకార్యదర్శి స్వప్న, మాజీ మండల అధ్యక్షుడు బాలేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరేష్ గౌడ్,రామకృష్ణ,రైతులు మదు రెడ్డి,శేఖర్,బద్రి,అశోక్ రెడ్డి. లత్తిపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
12 మే 2025

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు బ్యాంకుల వారిగా ఇంటర్వ్యూలు



**వంగూరు మేజర్ న్యూస్ :** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వివిధ కార్పొరేషన్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బ్యాంకులవారీగా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో బ్రహ్మచారి తెలిపారు. దరఖాస్తుదారులు అర్హత కలిగి ఉన్న ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్టు డూప్లికేటు కాపీనితీసుకొనిఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆయన తెలిపారు. ఈనెల 12వ తేదీన బీసీ కార్పొరేషన్ ద్వారా వంగూరు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ ఇతరులకు ఈనెల 14వ తేదీన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రఘుపతి పేట దరఖాస్తుదారులకు 15వ తేదీన తెలంగాణ గ్రామీణ బ్యాంకు కల్వకుర్తి దరఖాస్తుదారులకు 16వ తేదీన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్వకుర్తి దరఖాస్తుదారులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వంగూరు నందు ఉదయం 10:30 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని తెలిపారు. వివిధ కార్పొరేషన్ల వారీగా బ్యాంకులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు.

## డాక్టరేట్ అవార్డ్ రావటం మాకు ఆనందంగా ఉంది మైనార్టీ నాయకులు మొయిన్,లాల్ కోట



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండలం బండర్ పల్లి గ్రామానికి చెందిన మిత్రుడు జానకిరాం పిహెచ్.డిబీ ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగంలో పరిశోధన విద్యార్థిగా పీహెచ్.డి పరిశోధనను ఎ సోషియో, ఎకనమిక్ ఎనాలిసిస్ ఆఫ్ ఫార్మర్స్ సూసైడ్స్ ఇన్ తెలంగాణ తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు సామాజిక, ఆర్థిక విశ్లేషణ) అనే అంశంపై పూర్తి చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించినందుకు లాల్ కోట గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు మోయిన్ ఆయన నివాసానికి వెళ్ళి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిజేయటం జరిగింది మిత్రులుగా మాకు ఆనందం కలిగించింది ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమం లో మిత్రులు,రసూల్ నవీన్,అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## జానకి రాములును సన్మానించిన మాజీ సర్పంచ్ జి, హనుమంత్ రెడ్డి



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు సామాజిక ఆర్థిక విశ్లేషణ అనే అంశంపై పుస్తకం రాయడం జరిగింది దీనికి స్పందించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం జానకి రాములు ముదిరాజుకు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానము చేయడం జరిగింది ఆదివారం మండల పరిధిలోని బండర్ పల్లి గ్రామంలో జానకి రాములు ఇంటికి దమగ్నాపూర్ మాజీ సర్పంచ్ జి ,హనుమంతు రెడ్డి వెల్లి ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అందాల పోటీల్లో నిమగ్నమైన రాష్ట్ర ప్రభుత్వం

**- వరి రైతుల అవస్థలని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం.**

**- జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆదివారం చిన్న చింతకుంట మండలంలో గత 15 రోజుల నుండి గన్ని బ్యాగులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారు. ఒడ్ల కొనుగోలు కేంద్రాల దగ్గరనే రైతులు తమ యొక్క వడ్లను కాపాడుకోవడానికి ఒకపక్క వర్షాలు మరియు పగలు ఎండలతో ఇబ్బందిపడుతూనారు. అధికారులు గన్ని సంచులు ఇవ్వనందున ఏక్కడి ఒడ్లు అక్కడే నిలిచిపోయాయి. కాబట్టి ఈ యొక్క రైతుల బాధలను తక్షణమే పరిష్కరించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతులకు సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేటి వరకు కూడా 500 రూపాయల బోనస్ ఏ ఒక్క రైతుకు కూడా చెల్లించలేదు. అధికారులు తక్షణమే స్పందించి రైతులకు గన్ని బ్యాగులు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుర్వ రమేష్, డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, దశరథ్, ఆకుల అంజన్న, వనం నాగేష్, మనోహర్, హనుమంతు, వెంకటేష్, చందు పాల్గొన్నారు.

# బి సి ఎఫ్ ఆధ్వర్యంలో జరగబోయే బీసీ చైతన్య సదస్సులు జయప్రదం చేయాలి

**- మాజీ ఎంపీపీ టీకే కురుమన్న ఆహ్వాన పత్రికను అందిస్తున్న**

**- బి సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చిన్న రాములు**



**మదనాపురం మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో మే 22 లో జరగబోయే బీసీ చైతన్య సదస్సు కు మదనపురం మండలం తిరుమలయ్య పల్లి గ్రామానికి చెందిన టికే కురుమన్న మాజీ ఎంపీపీ ని మర్యాద పూర్వకంగా కలిసి బీసీ చైతన్య సదస్సుకు హాజరుకావాలని బీసీఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చిన్న రాములు ముదిరాజ్ ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలోబీసీ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్, జ ఖదీర్ పాషా మైనార్టీ జిల్లా అధ్యక్షులు, బీసీ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిపెల్లివిల్లా తిరుపతయ్య యాదవ్ , నాయిని రాము జిల్లా బీసీఎస్ ఎఫ్ అధ్యక్షులు, కొత్తకోట అధ్యక్షులు దారమెని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన సోషల్ మీడియా టీం.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పి ఏ సి సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వారి సతీమణి డాక్టర్ అనురాధ పెళ్లిరోజు సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లోని వారి నివాసంలో అచ్చంపేట సోషల్ మీడియా టీం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్చంపేట ప్రజా సేవలో నిత్యం నిమగ్నమై, ప్రజల కష్టాలలో పాలుపంచుకుంటు, అనుక్షణం ప్రజల కొరకు తమ జీవితం అంకితం చేస్తూ, ప్రజల సేవలోనే తమ ఆనందం వెతికారు. నిస్వార్థమైన వారి సేవకు వందనం, ప్రజల బాగోగుల కోసం వారి తపన అనంతం. మీరు ఇంటిని, వైద్య వృత్తిని, ప్రజా సేవను సమతుల్యం చేస్తూ, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని, నిత్యం మీ దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటు వివాహా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మే 20న జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బందును జయప్రదం చేయండి

**- అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము పిలుపు**




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం లో సంఘం అధ్యక్షులు భగవంతు అధ్యక్షతన సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యక్రమాలను కమిటీ చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము పాల్గొని మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలైన కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలు, నూతన జాతీయ మార్కెట్ విధాన బిల్లు, కార్మిక చట్టాల రద్దు చేసి, 4 లేబర్ కోడ్స్ ను తీసుకురావడాన్ని నిరసిస్తూ వాటి రద్దుకై రైతు,కార్మిక సంఘాల జాతీయస్థాయి పిలుపులో భాగంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, కృష్ణ, సహాయ కార్యదర్శి కొండ నర్సింలు, నారాయణ, సభ్యులు ఏ రాములు, ఆనంద్, తాయప్ప, చంద్రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీమియర్ లీగ్ 5 విజేత గోకమళ్ల ఫైటర్స్..



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలో రాచుర్ గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది.ఆర్ పీ ఎల్ క్రికెట్ టోర్నమెంట్ 5 విజేతగా గోకమళ్ల ఫైట ర్స్ నిలిచింది.ద్వితీయ స్థానంలో చేతన స్ట్రైక ర్స్ నిలిచింది.తృతీయ స్థానంలో శివాజీ వారియర్స్ నిలిచింది.విజేతగా గెలిచిన జట్టుకు కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ .గున్నేళ్ళ శ్రీనివాస్ లు 30 వేల రూపా యల నగదుతో పాటు షీల్డ్ ను అందజేశారు.ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు 20 వేల నగదు షీల్డ్ ను మాజీ సర్పంచ్ రామ చంద్రారెడ్డి అందజేశా రు.తృతీయ విజేత కు 15 వేలు షీల్డ్ ను మేఘ న ఫౌండేషన్ నిర్వాహకులు కరుణాకర్ దంప తులు అందజేశారు.ఈ సందర్భంగా కల్వ కుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాద వ్ మాట్లాడారు. క్రీడలలో గెలు పోట ములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్పూర్తితో ఉండా లని అన్నారు.చదువుతోపాటు క్రీడలలో రాణిం చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వహకు లు గోకమళ్ల రాజు మల్లోజు రాజు కృష్ణమా చారి శ్రావణ్ ప్రశాంత్ సాయి దుబ్బ వెంకటేష్ నాగ రాజు అనిల్ ప్రహ్లాద్ రవి వెంకటేష్ రణం నాయ కులు పర్వతాలు గుత్తి వెంకటయ్య రాధా కిషన్ గౌడ్ గుత్తి గోకమళ్ళ క్రాంతి బాల కృష్ణ గుత్తి చంద్ర శేఖర్ పాండు సురేందర్ శివ గోవర్ధన్ శ్రీనివాస్ కృష్ణయ్య శంకర్ రామార్జున్ క్రీడాకారు లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కు ఒక్కరోజే 18,493బస్తాల వరి ధాన్యం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు ఆదివారం ఒక్కరోజే 18,493 బస్తాలు వరి ధాన్యం వచ్చినట్లు,(ఆర్ఎన్ఆర్) ధాన్యం 12,462 బస్తాలు కాగా,1010 ధాన్యం 6,031 బస్తాలు వచ్చినట్లు, (ఆర్ఎన్ఆర్) సన్నరకం ధర క్వింటాకు గరిష్టంగా రూ.2,293 ధర లభించినట్లు, కనిష్టంగా క్వింటాకు రూ.1,912ధర లభించినట్లు, వరి దొడ్డురకం 1010 దాన్యం క్వింటాకు గరిష్టంగా రూ.2,220ధర పలికినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ.1,812 ధర లభించినట్లు,మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని భూత్పూర్ రోడ్డు వాసవి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో చిన్న చింతకుంట మండలం విద్యాధికారి లాల్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం పాపిశెట్టి మురళీకృష్ణ ఏకైక కుమార్తె డాక్టర్ అక్షర నిఖిల్ తో నిర్వహించిన వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు అదేవిధంగా వివాహ వేడుకల్లో మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ వేడుకలలో అధికారులు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు సిఆర్పిలు చిన్న చింతకుంట మండలం పాత్రికేయ మిత్రులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## అమరవాయి సందర్శించిన చిన్న జీయర్ స్వామి



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో ఆదివారం భక్తుడు వెంకటేశ్వరరెడ్డి గృహంలో త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామికి పాదపూజ నిర్వహించడం జరిగింది. అలాగే మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ పట్వారీ ప్రహ్లాద రావు స్వామీజీకి శ్రీ తిమ్మప్ప స్వామి చరిత్ర పుస్తకం అందజేసి ఘనంగా సన్మానించి దేవాలయం సందర్శించాలని కోరారు. అందుకు స్వామీజీ సరైన సమయంలో దేవాలయానికి వస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామీజీని దర్శించుకున్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న - సరిత

- రామానుజన్ చిన్నజీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్న
- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత
- మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్





**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల మండల పరిధిలోని కొండపల్లి గ్రామంలో శ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత. మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. హాజరై స్వామి వారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ముఖ్య అతిధులుగా విచ్చేసిన రామానుజన్ చిన్నజీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. వీరి వెంట యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, డిటిడిసి నర్సింహులు, పాతపాలెం ఆనంద్ గౌడ్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, పటేల్ శ్రీనివాసులు, సద్దనోముపల్లి గోపాల్, చేపల చిన్న, చిన్నికృష్ణ, రాముడు, కపట్రాల వెంకట్రాములు, కృష్ణ, శివ శంకర్, కమ్మరి రాము, బరాస ఆంజనేయులు, రహీం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంకులతో వాగ్దేవి విజయకేతనం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులలో ప్రవేశాల కోసం ఆన్లైన్లో నిర్వహించిన ఎప్సెట్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారు .వీరిని ఆదివారం కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు .ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సాయి దీపిక స్టేట్ 741 వ ర్యాంక్, జువేరియా స్టేట్1279 వ ర్యాంక్, రబ్బా స్టేట్ 2191 వ ర్యాంక్ , తబ్రీజ్ స్టేట్ 3483 వ ర్యాంక్, శ్రీహరి స్టేట్ 5223 వ ర్యాంక్, నూరిన్ స్టేట్ 5486 వ ర్యాంక్, రాజేశ్వరి స్టేట్ 5627 వ ర్యాంక్, ప్రియాంక స్టేట్ 7052 వ ర్యాంక్, వైష్ణవి స్టేట్7162 వ ర్యాంక్, సీమ స్టేట్ 8353 వ ర్యాంక్ నవనీత్ కుమార్ గౌడ్ స్టేట్ 8391 వ ర్యాంక్, పవన్ కళ్యాణ్ స్టేట్ 8613 వ ర్యాంక్, అనుష్క స్టేట్ 8638 వ ర్యాంక్, అబేదా స్టేట్ 8684 వ ర్యాంక్, మౌనిక స్టేట్ 8730 వ ర్యాంక్, జ్ఞానేశ్వర్ స్టేట్ 9468 వ ర్యాంక్, యమునా స్టేట్ 9573 వ ర్యాంక్, సాధించారు వీరితోపాటు 15 వేల ర్యాంకులోపు 22 మంది విద్యార్థులు 20వేల ర్యాంకులోపు 29 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు .సాధించాలనే సంకల్పం విద్యార్థులైతే సాధింప చేసే సమర్థత మాది అంటూ అధ్యాపకులు అందరూ కూడా ఎంతో కష్టపడి నాణ్యమైన విద్యను అందించి ఇంతటి ఘన విజయాన్ని సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని అధ్యాపకులను విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి ,ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని రెడ్డి, ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్ ,యాజమాన్య సభ్యులు, కోట్ల శివకుమార్, రాఘవేంద్రరావు, నాగేందర్, మరియు అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ సత్యనారాయణ స్వామి జాతర ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో వెలసిన శ్రీ సత్యనారాయణ స్వామి జాతర ఉత్సవాలు ఈ నెల 12 సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి.భక్తుల ఇలవేల్పుగా పూజలందుకుంటున్న సత్యనారాయణ స్వామి జాతర ఉత్సవాలకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు ఘనంగా చేశారు.12న సోమవారం తెల్లవారు జామున అభిషేకం 8.30 గంటలకు పల్లకి సేవా 10.30 గంటలకు స్వామి వారి కల్యాలోత్సవం,12 గంటలకు సతునారాయన వ్రతం,మధ్యాహ్నం 1 గంటలకు తీర్థ ప్రసాదాలు అన్నదానకార్యక్రమం నిర్వహిస్తారు.సాయంత్రం స్వామి వారి రథోత్సవం జరుగుతుంది.13న ఉదయం లోకకళ్యాణం కోసం విష్ణు సహస్రనామ హెూమం నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేస్తారు.స్వామి వారి జాతర ఉత్సవాల్లో భక్తులు అశేషంగా పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరరు.

## క్రీడాకారులను సన్మానించిన విశ్రాంత పిఈటి బి. గోపాలం



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవరెడ్డి, కృష్ణమూర్తి ఆదేశాల మేరకు మండల పరిధిలోని కర్ని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయస్థాయి ఖో ఖో క్రీడాకారిని ,ఎన్ ఐ ఎస్ ఖో ఖో కోచ్, పి డి బి.రూప సొంత ఖర్చులతో తను పని చేస్తున్న పాఠశాలలో గత నెల 25 నుండి ఈ నెల 11 వరకు ఉదయము సాయంత్రము,50 మంది బాలబాలికలకు ఉదయము అల్పాహారం అందజేస్తూ ఖో ఖో క్రీడలలో మెలకువలను, నేర్పుతూ మెరుగైన శిక్షణ ఇవ్వడము జరిగింది. ఆదివారం కర్ని గ్రామ క్రీడా ప్రాంగణంలో జరిగిన వేసవి క్రీడా ఖో ఖో శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి.గోపాలం పాల్గొని మెరుగైన శిక్షణ పొందిన ఉత్తమ 30 మంది ఖో ఖో క్రీడాకారిణులకు, క్రీడాకారులకు నలుగురు జాతీయస్థాయి క్రీడాకారులను శాలువలతో ఘనంగా సన్మానించి , మెడల్స్ అందజేసి వారిని అభినందించి, అలాగే ఖో ఖో క్రీడ యందు 17 రోజులపాటు మెరుగైన శిక్షణ ఇచ్చిన పిడి బి .రూపను ఘనంగా సన్మానించి అభినందించారు.బి.గోపాలం మాట్లాడుతూ , విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని ,ఉద్యోగాలలో పై చదువుల కొరకు సర్టిఫికెట్స్ స్పోర్ట్స్ కోటాలో ఉపయోగపడతాయని రాష్ట్ర జాతీయ క్రీడల్లో రాణించాలని ఆయన తెలుపుతూ,మారుమూల ప్రాంతమైన కర్ని గ్రామంలో పాఠశాల విద్యార్థులకు ఖో ఖో, సైకిలింగ్, అథ్లెటిక్స్ క్రీడల్లో బి.రూప శిక్షణ ఇచ్చి 50 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయిలో, 6 మంది విద్యార్థులను జాతీయస్థాయిలో ఆడించి కర్ని గ్రామానికి, పాఠశాలకు కీర్తి ప్రతిష్టను తీసుకురావడం జరిగింది. కర్ని గ్రామం యువకులు 50 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేసి ప్రోత్సహించి నందులకు యువకులకు కృతజ్ఞతలు తెలియజేసి అభినందించారు. కర్ని పాఠశాల విద్యార్థులకు క్రీడలలో పాల్గొనుటకు సహకారం అందిస్తానని బి.గోపాలం తెలిపారు. బి.రూప మాట్లాడుతూ ఖో ఖో క్రీడ అంటే నాకు ప్రాణం అని, నేను విద్యార్థి దశలో ,ఉద్యోగం పొందిన తర్వాత కూడా ఆరుసార్లు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్నానని, అందుకే మా పాఠశాల విద్యార్థులకు ఖో ఖో క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇచ్చినానని, మా విద్యార్థులను ఘనంగా సన్మానించి,మెడల్స్ అందజేసిన జిల్లా సైకిలింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం కు ధన్యవాదాలు తెలిపారు.

## చారకొండ బైపాస్ వద్ద కారు బోల్తా




**చారకొండ మేజర్ న్యూస్ :** కోదాడ జడ్చర్ల రహదారి మండల కేంద్రంలో అదుపుతప్పి కారు బోల్తా పడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర ప్రదేశ్ కి చెందిన ప్రీయ గుప్తా అనే వ్యక్తి హైదరాబాద్ కూకట్ పల్లిలో ఓ ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తున్నారు. హైదరాబాద్ నుండి శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి బయలుదేరారు. వంగూర్ మండలం శ్రీశైలం క్రాస్ రోడ్ వద్ద దారి తప్పి చారకొండ కి వచ్చారు. చారకొండ బైపాస్ నిర్మాణ పనుల వద్ద మట్టి కుప్పను ఢీకొట్టడంతో కారు బోల్తా పడింది దీంతో కారులో ఉన్న ఐదుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ శంషోద్దీన్ సంఘటన స్థలానికి వచ్చి కారుని పరిశీలించారు.

## ఆర్కపల్లి శివారులో

# అసలేం జరుగుతోంది..?

▶▶ 282, 244, 245, 246 సర్వే నెంబర్లలో వెంచర్ చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చిన బ్రోచర్లు – తమ భూములను ఎవరికి అమ్మలేదంటున్న రైతులు ▶▶ గతంలో ప్రభుత్వం కులవృత్తిదారులకి ఇచ్చిన ఇనాం భూముల్లో మచ్చుకైనా కానరాని వెంచర్ ఆనవాళ్ళు ▶▶ బోగస్ బ్రోచర్లతో మోసం చేయజూస్తున్న రియాల్టర్లపై చర్యలకు రెవెన్యూ, పోలీసు అధికారులను ఆశ్రయించిన ఆయా భూములు సాగుచేసుకుంటున్న రైతులు




వెంచర్ ఏర్పాటుచేసినట్లు వెలుగుచూసిన బోగస్ బ్రోచర్

మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 11): మాడ్గుల మండలం ఆర్కపల్లి రెవెన్యూ శివారు సర్వే నెంబర్లు 282, 244, 245, 246లలో కులవృత్తిదారులకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన సుమారు 35ఎకరాల ఇనాం భూముల్లో వెంచర్ ఏర్పాటుచేస్తున్నట్లు హైద్రాబాద్‌లోని ఓ రియల్ ఎస్టేట్ సంస్థకు చెందిన అందమైన బ్రోచర్లు, లేఅవుట్ స్థానికంగా కలకలం రేపిన విషయం విధితమే. కాగా సదరు భూముల్లో నేటికి వెంచర్ ఏర్పాటుకు సంబంధించి ఎలాంటి ఆనవాళ్ళు కనిపించకపోగా తమ భూములను ఎవరికి అమ్మలేదని, మా ప్రమేయం లేకుండ మా భూముల సర్వే నెంబర్లలో వెంచర్ ఏర్పాటుచేస్తున్నట్లు మోసం చేయజూస్తున్న రియాల్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గత నెలలో ఆర్కపల్లికి చెందిన కొందరు రైతులు పోలీసు, రెవెన్యూ అధికారులను ఆశ్రయించారు. అంతేగాకుండ 282, 244, 245, 246 సర్వే నెంబర్లలో మొత్తం విస్తీర్ణం 35 ఎకరాల భూమి లేకున్నా సదరు రియాల్టర్లు మాత్రం గల 35 ఎకరాల్లో వెంచర్ ఏర్పాటుచేస్తున్నట్లు, ఇట్టి వెంచర్ ట్రిబుల్ ఆర్, గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు, సాగర్ హైవేకు, చింతపల్లి సాయిబాబా దేవాలయానికి సమీపంలో ఉన్నట్లు బోగస్ బ్రోచర్‌తో కొనుగోలుదారులను ఆకర్షించేయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిసింది. ఇదిలా వుండగా ఆయా సర్వే నెంబర్లలోని కొంత భూమిని ఇప్పటికే కొందరు రైతులు విక్రయించుకున్నట్లు, మరికొందరు సైతం అమ్మకానికి అంగీకరించి కొనుగోలుదారుల నుండి టోకెన్ అమౌంట్ తీసుకున్నట్లు సమాచారం. ఏది ఏమైనా రైతుల ప్రమేయమే లేకుండ, వారి భూములను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకుండానే ఏకంగా ఆయా సర్వే నెంబర్లలో వెంచర్ ఏర్పాటుచేస్తున్నట్లు వెలుగుచూసిన బ్రోచర్లు బోగస్‌వా లేక రైతుల నుండి భూములు కొనుగోలు చేశాక ఏర్పాటుచేయబోయే వెంచర్‌కు సంబంధించినవా అన్నది తేలాల్సింది.




భూములు కొనుగోలు చేయకుండానే వెలుగుచూసిన వెంచర్ లేఅవుట్

## పద్మారంలో బీసి సేన మహిళా కమిటీ ఏక గ్రీవ ఎన్నిక



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:12): మండల పరిధిలోని పద్మరాం గ్రామం లో జాతీయ బి సి సేన మహిళా అధ్యక్షురాలు ప్యాటా జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ కమిటీ ఎన్నికకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రధనకార్యదర్శి జువ్ సుధాకర్ పాల్గొన్నారు. గ్రామ అధ్యక్షురాలు గా కమ్మరి స్వాతి, ఉపాధ్యక్షురాలు గా సాహెబ్ గారి పద్మమ్మ. ప్రధాన కార్యదర్శి సరస్వతి. సహాయ కార్యదర్శిగా జయమ్మ. కోశాధికారిగా కావాలి అమృతమా లను ఎన్నుకోవడం జరిగింది అని జయ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి . జూపల్లి చంద్రశేఖర్. మేకల వెంకటేష్ మాట్లాడుతూ మన బి సి లు రాష్ట్రములో ఆర్థికంగా సామాజికంగా. విద్యా. రాజకీయాలలో రాణించి బి సి ల హక్కులను సాధించుకోవడానికి జాతీయ బి సి సే న ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. బి సి లు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే మనమందరం కలిసి ఏక తాటి పైకి రావాలని పిలుపునిచ్చారు. తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నేత రూ.5వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 11): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన ఇస్లావత్ శేషు గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నేత జవహర్‌లాల్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి శేషు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను ఓదార్చి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. శేషు మృతదేహం వద్ద నివాళులర్పించినవారిలో నాయకులు కె. స్టాలిన్, కిషన్, ఇ. బిక్కునాయక్, ఇ. దశరథ్ కె. తులసీరాంనాయక్, ఇ. జగన్, ఇ. రాము, శ్రీను తాండవాసులున్నారు.

## దేవాలయ విస్తరణ, సుందరీకరణకు పరిశీలన



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 11): కందుకూరు మండలం లేమూర్‌లో మన్యం బావి శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి, సుందరీకరణ, విస్తరణపై దేవాలయ కమిటీ చైర్మన్ గూడూరు కొండారెడ్డి సభ్యులు పరిశీలించారు. ఈదివారం దేవాలయ కమిటీ చైర్మన్, ప్రధానకార్యదర్శి డిల్లి బాలకృష్ణ, సంయుక్త కార్యదర్శి రాయిచెట్టు అయిలు, మాజీ సర్పంచ్ డిల్లీ గణేష్ , లేమూర్ ఆంజనేయ దేవాస్థానం కమిటీ చైర్మన్ కేశడి భూపాల్‌రెడ్డి ఆహ్వానం మేరకు ప్రముఖ పురావస్తు పరిశోధకుడు స్థపతి డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి పరిశీలించారు.

## లంబాడి కొదమ సింహం జాటోత్ ఠాణు నాయక్ విగ్రహావిష్కరణ

**- "లంబాడి జాతికే వన్నెతెచ్చిన మహా పోరాట యోధుడు"   - "మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి"**



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 11): భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధం పోరాటంలో విస్తృతంగా పోరాడిన లంబాడి కొదమ సింహం జాటోత్ ఠాణు నాయక్ విగ్రహావిష్కరణ. మహేశ్వరం నియోజకవర్గంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్ సంత్ సేహలాల్ మహారాజ్ సంఘ్ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లెల్ గూడలో చందన చెరువుపై జాటోత్ ఠాణు నాయక్ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి లంబాడి కొదమ సింహం కామ్రేడ్ ఠాణు నాయక్ ప్రతిభను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడుతూ విసునూర్ దేశ్ముఖ గుండాలను నిజాం రజాకార్లను ధైర్యంగా ఎదిరించి ధర్మాపూర్ తండా పోరుగడ్డను దాస్య సుంకలాల నుంచి విముక్తి చేసి అమరుడిగా లంబాడి సమాజానికి ఆదర్శంగా నిలిచారని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రవీందర్ నాయక్, డిసిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి , మాజీ ఎంఎంసీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ముఖేష్ ముదిరాజ్, ఇంద్రావత్ రవి నాయక్, నీలా రవి నాయక్, రమావత్ శీను నాయక్, ప్రొఫెసర్ శంకర్ నాయక్, అర్కల భూపాల్ రెడ్డి, జటావత్ శ్రీను నాయక్, దీప్ లాల్ చౌహన్, అర్కల కామేశ్వర్ రెడ్డి, కొలన్ శంకర్ రెడ్డి, బొక్క రాజేంద్రరెడ్డి, భూపేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, విజయలక్ష్మి, సునీత, బాలరాజ్, ధనావత్ వాసు నాయక్, మాజీ సర్పంచ్ రత్లావత్ రాజు నాయక్, వాము నాయక్, మోహన్ నాయక్,మాజీ కార్పొరేటర్లు, నాయకులు గౌరీ శంకర్, కిషోర్, శ్రావణ్ కుమార్, గాజుల మధు, బన్సిలాల్ నాయక్, సూర్య నాయక్ బంజారా, గిరిజన లంబాడి సోదరి సోదరీమణులు సోదరులు భారీ ఎత్తున తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో నంబర్ వన్ గా మేడిపల్లి లయన్స్ క్లబ్ వెలగాలని సూచన

## మేడిపల్లి లయన్స్ క్లబ్ ను సందర్శించిన జిల్లా గవర్నర్ వెంకట్ రెడ్డి
## క్లబ్ వ్యవహారాలు,అకౌంట్స్ పరిశీలన



**మేడిపల్లి ,మేజర్ న్యూస్ (మే11):**
మేడిపల్లి లైన్స్ క్లబ్ ను జిల్లా గవర్నర్ ఎల్ఎన్ కె.వెంకట్ రెడ్డి,ఎస్వీడిజి సుధాకర్ రెడ్డి,ఎల్ఎన్ కన్నా పరశురాములు,గైడింగ్ లయన్ కృష్ణ జీవన్ బజాజ్, వైస్ గవర్నర్ ఎల్ఎన్ హరికిషన్ రెడ్డి,ఎల్ఎన్ పజ్జూరి జయహరి జెడ్ సి,ఎల్ఎన్ గోల్డెన్ జూబ్లీ జనగామ క్లబ్ అధ్యక్షులు ఎల్ఎన్ సంజీవరెడ్డి,ఎల్ఎన్ మరియాల అశోక్,ఎల్ఎన్ ప్రసాద్ లు అఫీషియల్ గా సందర్శించారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాదం గౌడ్ నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో గవర్నర్ వెంకట్ రెడ్డి పాల్గొని క్లబ్ సభ్యుల సలహా సూచనలు స్వీకరించడంతో పాటు వారికి పలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మేడిపల్లి లయన్స్ క్లబ్ డిస్టిక్ లోనే నెంబర్ వన్ గా వెలగాలని ఆ ప్రయత్నంతో మీరందరూ ముందుకు సాగాలని సూచిస్తూ క్లబ్ అకౌంట్స్ మెయింటెనెన్స్ ను పరిశీలించి అన్ని కార్యక్రమాలు బాగున్నాయని కితాబ్ ఇచ్చారు.మక్తాల ఫౌండేషన్ అధ్యక్షులు జలంధర్ గౌడ్,ఘట్కేసర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సారా శ్రీనివాస్ గౌడ్ వారి బృందం ఘట్కేసర్ మండల పరిదిలో నూతన క్లబ్ ఏర్పాటు కోరారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఎల్ఎన్ పల్లె బాలరాజ్ గౌడ్,లయన్ సావిత్రి,లయన్ లావణ్య,లయన్ శారదా,లయన్ చందన,లయన్ మహేందర్ రావు,లయన్ రాజు,లయన్ మహేష్,లయన్ ప్రభాకర్,లయన్ చారిలు పాల్గొన్నారు.




## ఆటో... బైక్... డీ "

- ఇద్దరికీ తీవ్ర గాయాలు హైదరాబాదుకు తరలింపు
- ఎస్ఐ విట్టల్ రెడ్డి వెల్లడి



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 11**
కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఆటో....ఓ బైక్..ఢీ...కొన్నగ ఇద్దరికీ గాయాలైన సంఘటన ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపిన వివరాలు తాండూరు నుండి అల్లాపూర్ మీదుగా వెళ్తున్న ఆటో టీఎస్ 34 టీ 3406) మల్కాపూర్ నుండి తాండూరు వస్తున్న బైక్ ఏపీ09 సిఎన్ 939 అల్లాపూర్ సమీపంలో ఢీకొనగా ఆ బైక్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలు అయ్యారు ఆటోలో ఉన్న ఓ పాపకు గాయాలు అయ్యాయి దీనితో సమీపంలో ఉన్న వ్యక్తులు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని గాయాల పాలు అయిన వ్యక్తులను ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించగా ఇద్దరు వ్యక్తులకు ప్రథమ చికిత్స నిర్వహించి హైదరాబాద్ కు రిఫరల్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



## నేడు పరిగికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాక .....

- ప్రభుత్వ ఆసుపత్రి లో రూ.27కోట్లతో 100 పడకల నిర్మాణానికి శంకుస్థాపన....
- హాజరు కానున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్....
- పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాం మోహన్ రెడ్డి ....

పరిగి. మేజర్ న్యూస్ (ఏప్రిల్ 11). నేడు పరిగి ప్రభుత్వ ఆసుపత్రి లో 100 పడకల నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రానున్నట్లు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పరిగి పట్టణంలో రూ . 27కోట్ల తో అత్యాధునిక వసతులతో 30 పడకల నుండి 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా స్థాయి పెంచుట కొరకు ఆస్పత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడానికి నేడు ఉదయం 11 గంటలకు రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,ప్రజలు మీ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ,పరిగి ప్రభుత్వ ఆసుపత్రిని గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఐదు కోట్ల రూపాయలతో కట్టించడం జరిగిందని,మళ్లీ ఇప్పుడు రూ .27 కోట్ల రూపాయలతో అత్యధిక వసతులతో నిర్మించడం జరుగుతుందని, అత్యవసర చికిత్స గురించి మరియు డయాలసిస్ ఇలాంటి ఆధునిక సదుపాయాలు కల్పించుటకు పేద ప్రజలకు మెరుగన్న వైద్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి సహకారంతో ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ఏ అధ్యక్షులు పార్థసారథి పంతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి ,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ ప్రసాద్, డిసిసి ఉపాధ్యక్షుడు అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, గోపాల్, మాజీ సర్పంచ్ రాజ పుల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాలాది శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జగన్, సాయి రెడ్డి, నిఖిల్,నాగవర్ధన్,మాజీ కౌన్సిలర్ మల్లేష్,శ్రీనివాస్ పవర్, మాణిక్యం,మహేష్,రవి కాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,అన్వర్‌లు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే టి ఆర్ ఆర్.

## భారత ప్రభుత్వం, సైన్యానికి మద్దతుగా బుగ్గరామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు....

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 11):**
భారత, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం, సైన్యానికి మద్దతుగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బుగ్గ రామలింగేశ్వరాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానంద్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రస్తుత సమయంలో ప్రజలందరు భారత ప్రభుత్వానికి అండాగా నిలువాలని, అదేవిధంగా అంతర్గతంగా ఉన్న దేశ విచ్ఛిన్నకర శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. సోషల్ మీడియాలో వస్తున్న అపోహలను నమ్మ వద్దని, దేశ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ప్రధాని మోడీకి మనం అండా గా ఉండాలన్నారు.బుద్ధి మారని పాకిస్తాన్ కు మన దేశ సైన్యం సమర్ధవంతంగా తగిన జవాబు ఇస్తుందని చెప్పారు. దేశ రక్షణ పరంగా ఇండియా చాలా బలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివరాజ్ గౌడ్, నాయకులు పడమటి శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గీయ చిన్నెల్లి శీను వాస్ యాదవ్ స్మారకార్థం 9 వ ప్రీమియం లీగ్ క్రికెట్ నిర్వాహన...

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (మే 11)**

- గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన భావనోళ్ళ శంకర్ యాదవ్



' క్రీస్తుశేషులు స్వర్గీయ చిన్నెల్లి శ్రీనివాస్ యాదవ్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ప్రీమియం క్రికెట్ లీగ్ నిర్వహిస్తారు. అందులో భాగంగా తొమ్మిదో సీజన్ క్రికెట్ టోర్నమెంట్ ను గత కొన్ని రోజుల నుండి నిర్వహిస్తున్నారు. ఆదివారం చివలరి రోజు కావడంతో గెలుపొందిన క్రికెట్ టీములకు మొదటి బహుమతి, రెండో బహుమతిని శంకర్ యాదవ్ చేతుల మీదుగా అందించడం జరిగింది.చెంగోలు గ్రామానికి చెందిన బ్లూ టీం మొదటి బహుమతి పొందగా, రెండో బహుమతిని చెంగోల్ ఎల్లో టీమ్ గెలుపొందింది. వారికి బహుమతులను ప్రధానోత్సవం చేశారు. వేణుగోపాల్ రెడ్డి ,కందుకూరి రాజ్ కుమార్, మనోహర్ యాదవ్, బంటు మల్లప్ప జంగల్ యువ నాయకులు రాము యాదవ్ పోచయ్య సురేష్, రమేష్, నరేష్, వెంకటరెడ్డీ, లాలు, సలీం, రవి, శేఖర్, శ్రీను, చిన్నెల్లి అమల శ్రీనివాస్, అరవింద్ యాదవ్, ఐశ్వర్య యాదవ్, పాల్గొన్నారు.



## శిక్షణ పొంది జాతీయ స్థాయి కి ఎదగాలి

### బిడి ఎం ఎచ్ ఓ జయ చంద్రమోహన్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** క్రీడాకారులు క్రికెట్ శిక్షణ పొంది జాతీయ స్థాయి కి ఎదగాలని నారాయణపేట జిల్లా వైద్య అధికారి జయ చంద్రమోహన్ అన్నారు.ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నీ మిని స్టేడియంలో నిర్వహిస్తున్న వేసవి క్రికెట్ శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు ప్రభుత్వం ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మంచి శిక్షణ పొంది రాష్ట్ర,జాతీయ స్థాయి లో రాణించి ఈ ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోచ్ లు రమణ,అజయ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## 15 న జిల్లా స్థాయి క్రికెట్ జట్ల ఎంపికలు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా స్థాయి అండర్ 19,23 ఏళ్లలోపూ క్రికెట్ జట్ల ఎంపిక ఈనెల 15న నారాయణపేట జిల్లా కేంద్రంలో నీ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఎం డి సి ఎ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ తెలిపారు.పాల్గొనే క్రీడాకారులు బర్త్ సర్టిఫికేట్,ఆధార్ కార్డు తీసుకుని 15వ తేదీన ఉదయం 9 గంటల వరకు రిపోర్ట్ చేయాలని తెలిపారు.ఎంపికైన వారు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నారాయణపేట జట్లు 5 మ్యాచ్ లు అడాల్సి ఉంటుందని తెలిపారు.పూర్తి వివరాలకు 9100753683 నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## నీటి వృదాతో వేసవి తాపం తీరేనా...



**గుండుమాల్ మేజర్ న్యూస్:** మండుతున్న ఎండలు దాహం కోసం గుక్కెడు నీటి కోసం జనాలు అల్లాడుతున్న సరైన సమయంలో తాగునీరు అందకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా తాగునీటి వృధాను అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు.ఆదివారం గుండుమాల్ మండల కేంద్రంలోని కొమ్మూర్ రహదారిలో గల తాగునీటి బోరు నుండి నీరు వృధాగా పోతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు.ప్రజా అవసరాల మేరకు నీటి సరఫరా చేయకుండా బోరు మోటర్లను ఆపివేయకుండా అలానే వదలడం వల్ల నీటి వృధా ఎక్కువవుతుంది.వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటి పోతుంటాయి, అందువల్ల సమయానుకూలంగా త్రాగునీరు అందించాల్సిన అవసరం ఉందని ప్రజలు వాపోతున్నారు.గ్రామపంచాయతీ సిబ్బంది నీటి వృధాను అరికట్టి ప్రజలకు అవసరం మేరకు నీటిని పంపిణీ చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ పద్ధతిలో ఎస్ ఎల్ బి సి లో తవ్వకాలు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంట సమీపంలో గల ఎస్ఎల్బీసీలో డ్రిల్లింగ్, బ్లాస్టింగ్, పద్ధతిలో తవ్వకాలు జరపాలని అధికారులు నిర్ణయించారు. భూ భౌతిక పరీక్షల తరువాతే ఎస్ ఎల్ బి సి సొరంగం నిర్మాణం విషయంలో ముందుకెళ్లాలని నిపుణుల కమిటీ సూచించింది. హైదరాబాదులోని జలసౌధలో కన్వీనర్, నల్గొండ సీఈ అజయ్కుమార్ భేటీ అయ్యారు. టన్నెల్ బోర్ మిషన్ (టిబిఎమ్) బురదలో ఉండటంతో తిరిగి దానితో తవ్వకాలు జరపడం సాధ్యం కాదు. డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ పద్ధతి( డిబిఎం) మాత్రమే అనుకూలం అని కమిటీ తేల్చింది. ఈ పద్ధతిలో సొరంగం తవ్వాలంటే భూపొరల సమగ్ర డేటా అధ్యయనం కోసం ఎన్ జి ఆర్ ఐ పరిశోధన చేయనుంది.

## వైభవంగా నరసింహ జయంతి ఉత్సవాలు





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** లక్ష్మి నరసింహ సహిత రాఘవేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం నరసింహ జయంతి ఉత్సవాలు వైభవంగానిర్వహించారు, ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి సుప్రభాతం నిర్మాల్యం పంచామృతాభిషేకం తులసి అర్చన అలంకరణ భజన పల్లకి సేవ వసంత పూజా ప్రత్యేకపూజలతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించారు విశేషంగా నరసింహ జపహెూమాన్ని శాస్త్రబద్ధంగా నిర్వహించారు ఈ సందర్భంగా జోషి రఘు ప్రేమాచార్యులు ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తూ నరసింహస్వామి మహిమలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహచారి అనిల్ దేశాయి హరీష్ ఆచార్య శ్రీహరి ప్రహ్లాద శ్రీపాద నరసింహ భీమ్ శంకర్ రావు శేషు బీంషన్ రావు సీతారామారావు అనంతరావు శక్తి పీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానందా తదితరులు పాల్గొన్నారు వేసవి ధార్మిక శిక్షణ శిబిరం ప్రారంభం 15 రోజులపాటు చిన్నారులకు ఆధ్యాత్మిక అంశాలపై వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు భగవత్ నామాల ప్రాధాన్యత ఆధ్యాత్మిక అంశాలపై చిన్నారులకు శిక్షణ ఇవ్వనున్నారు ఈ వేసవి శిబిరం ఐదు రోజులు రాఘవేంద్ర స్వామి ఆలయం ఐదు రోజులు ఉత్తరాది మఠం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఐదు రోజులు అనంతసేన స్వామి దేవాలయాల్లో వేసవి శిక్షణ శిబిరం జరగడం జరుగుతుందని శ్రీపాద కులకర్ణి తెలిపారు.

## ధన్వాడ మండల కేంద్రంలో మెప (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) సన్నాహక సమావేశం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయంలో నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్ అధ్యక్షులు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ధన్వాడ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో ముదిరాజ్ అభినందన సభ యొక్క సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు మాట్లాడుతూ మెపా నారాయణపేట జిల్లా ఆద్వర్యంలో 10%ష్ర% మరియు ఇంటర్ మెరిట్ విద్యార్థులకు,వివిధ రంగాల్లోని ఉత్తమ ఉద్యోగులకు ముదిరాజ్ పెద్దల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీరటి రాఘవేందర్ నాయుడు ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు జూలు వెంకటేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు గోవిందరాజులు ముదిరాజ్, జిల్లా సలహాదారులు మరాఠీ నారాయణ ముదిరాజ్, నీరడి నారాయణ ముదిరాజ్ టప్ప జములప్ప ముదిరాజ్ నీరటి ముత్యం రాములు ముదిరాజ్ బాబా ముదిరాజ్ గుండ్లకుంట రాములు ముదిరాజ్, బూడిది రాజు ముదిరాజ్ ముత్యం రవి ముదిరాజ్ నీరటి శివ ముదిరాజ్ నీరటి విష్ణు జలంధర్ ముదిరాజ్ మూలంటి బాలచందర్ ముదిరాజ్ గంజి భాస్కర్ ముదిరాజ్ నర్సింలు ముదిరాజ్ ఎర్రగడ్డ పల్లి రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలి. ఎంపీడీవో వెంకట్రాములు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో వెంకట్రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తి ఎస్బిఐ బ్యాంకు పరిధిలో రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న జిల్లెల్ల, యంగంపల్లి, తాండ్ర గ్రామ పంచాయతీలోని లబ్ధిదారులకు నేడు సోమవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయం లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు, ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు 9 గంటల 30 నిమిషాలకే ఎంపీడీవో కార్యాలయానికి చేరుకోవాలని ఆయన సూచించారు, ఆయా బ్యాంకుల మేనేజర్లతో కలిసి పారదర్శకంగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో పేర్కొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
జడ్చర్ల రూరల్, హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్

**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్

**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**8008622757**